క్లుప్తంగా

భూ పంపిణీ చేయాలి

గార్లదిన్నె: కోటంకలో భూమిలేని ఎస్సీ, ఎస్టీలందరికి భూ పంపిణీ చేయాలని రైతు సంఘం నాయకులు డిమాండ్ చేశారు. శనివారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద సీపీఎం ఆధ్వర్యంలో ఆందోళన చేశారు. రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు నాగరాజు, సీపీఎం మండల కార్యదర్శి చెన్నారెడ్డి, నాయకులు నాగమ్మ, రామసుబ్బారెడ్డి, నారాయణరెడ్డి, నాగార్జున, సుధాకర్, క్రిష్ణ, లక్ష్మీదేవమ్మ, పాల్గొన్నారు.

కుదుటపడిన రమేష్‌నాయుడి ఆరోగ్యం



రమేష్‌నాయుడితో మాట్లాడుతున్న నేతలు

యాడికి: నాలుగు రోజులుగా అనారోగ్యంతో అనంతపురం కిమ్స్ సవీరా ఆసుపత్రిలో ఐసీయూలో చికిత్స పొందుతున్న వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ బొంబాయి రమేష్ నాయుడి ఆరోగ్యం కుదుట పడింది. దీంతో శనివారం వైద్యులు జనరల్ వార్డులో చికిత్స అందిస్తున్నారు. వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు పైలా నర్సింహయ్య, మాజీ జెడ్పీటీసీ వెంకటరామిరెడ్డి, సీనియర్ నాయకుడు బాలా రమేష్‌బాబు పరామర్శించారు. రెండు రోజుల్లో రమేష్ నాయుడు డిశ్చార్జి అవుతారని వైద్యులు రామ్మోహన్ నాయక్, రోహిత్‌రెడ్డి బొంబాయి రమేష్ రమేష్ నాయుడు సతీమణి యాడికి ఎంపీపీ బొంబాయి ఉమాదేవికి తెలిపారు.

కొటేషన్ల ఆహ్వానం

గుంతకల్లు రూరల్: ప్రముఖ శైవ క్షేత్రం బుగ్గ సంగమేశ్వర ఆలయంలో అత్యంత వైభవంగా జరిగే మహా శివరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆలయంలో చేపట్టే వివిధ రకాల పనులకు కొటేషన్లను ఆహ్వానిస్తున్నట్లు ఆలయ ఈఓ కృష్ణయ్య శనివారం ఓ ప్రకటనలో కోరారు. ఫిబ్రవరి 18 నుంచి 20వ తేదీ వరకూ ఆలయంలో మహాశివరాత్రి ఉత్సవాల నేపథ్యంలో చలువ పందిళ్లు, షామియానాలు, వంట సరుకులు, కూరగాయల సరఫరా, ఆలయానికి సున్నపు పూత, క్యూలైన్ ఏర్పాటు, వంట మాస్టర్, లైటింగ్ డెకరేషన్, పూల డెకరేషన్ తదితర వాటి ఏర్పాటుకు కొటేషన్లను ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. ఆసక్తి గల వారు ఈనెల 19లోపు ఈఓ కార్యాలయంలో కొటేషన్లను అందజేయాలని సూచించారు.

విశ్రాంత ఉద్యోగికి చెక్కు అందజేత



చెక్కు అందిస్తున్న ఎమ్మెల్యే వైవీఆర్

గుంతకల్లు రూరల్: కసాపురం నెట్టికంటి ఆంజనేయస్వామి ఆలయ విశ్రాంత ఉద్యోగికి ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి రిటైర్మెంట్‌కు సంబంధించిన చెక్కును అందజేశారు. వివరాలు...కసాపురం గ్రామానికి చెందిన హనుమంతు 8 నెలల క్రితం ఉద్యోగ విరమణ చేశాయి. అయితే ఆయనకు రిటైర్మెంట్ బెనిఫిట్స్, పింఛన్ రావడం లేదు. ఇటీవల గడప గడపకూ మన కార్యక్రమం సందర్భంగా ఆయన సమస్యను ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. దీంతో వెంటనే ఎమ్మెల్యే ఉన్నతాధికారులతో మాట్లాడి సమస్య పరిష్కరించారు. ఈమేరకు శనివారం ఎమ్మెల్యే తన క్యాంప్ కార్యాలయంలో రిటైర్మెంట్ చెక్కును అందించారు. ఆర్డీఓ రవీంద్ర, ఆలయ ఈఓ డీ వెంకటేశ్వరరెడ్డి, ఏఈఓ ధనుంజయ తదితరులు పాల్గొన్నారు.

ఫిజియోథెరపిస్ట్‌పై విచారణ

శింగనమల: సీహెచ్‌సీ ఫిజియోథెరపిస్ట్ సుదర్శన్‌పై వచ్చిన ఆరోపణలపై శనివారం పామిడి మెడికల్ ఆఫీసర్ ఎల్లప్ప విచారణ చేశారు. ఇన్‌చార్జి సీహెచ్‌ఓ రమణనాయక్, అక్కడ పని చేస్తున్న సిబ్బందితో వివరాలు సేకరించారు.

టీబీ బాధితులకు నిత్యావసరాల పంపిణీ



టీబీ రోగులకు నిత్యావసరాలు అందిస్తున్న ఫయాజ్‌బాషా తదితరులు

తాడిపత్రి టౌన్: స్థానిక సీబీరోడ్డులోని అబ్దుల్ కలాం ఆజాద్ మున్సిపల్ ఫంక్షన్ హాలులో శనివారం ఫయాజ్ సేవా ట్రస్టు ఆధ్వర్యంలో 50 మంది టీబీ టీబీ బాధితులకు ఫయాజ్ సేవా ట్రస్టు చైర్మన్ పయాజ్‌బాషా పలువురు నాయకులతో కలిసి నిత్యావసరాలు పంపిణీ చేశారు. ఫయాజ్ బాషా మాట్లాడుతూ ఆర్థికంగా వెనుకబడిన టీబీ బాధితుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని కొన్ని నెలలుగా నిత్యావసరాలు పంపిణీ చేస్తున్నామన్నారు. ట్రస్టు ద్వారా ఉచిత రక్త పరీక్షలు, వడ్డీలేని రుణాలు, త్వరలోనే ఇళ్ల స్థలాల పంపిణీ చేపడతామని తెలిపారు. వక్ఫ్ బోర్డు చైర్మన్ షాషావలి, ఉపాధ్యక్షుడు మహబూబాషా, కోశాధికారి దూదేకుల బాబయ్య, మాజీ కౌన్సిలర్లు బాబు, వరదలయ్య, డీవీ కుమార్, వైఎస్సార్ నాయకులు చవ్వా రాజశేఖర్‌రెడ్డి, బషీర్, ప్రసాద్, రియాజ్, అస్లాం, షమీర్ ఘోరా పాల్గొన్నారు.

అర్హులందరికీ పింఛన్లు అందిస్తాం



కొత్త పింఛన్ పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే వై వెంకట్రామిరెడ్డి

• ఎమ్మెల్యే వై వెంకట్రామిరెడ్డి

పామిడి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం అర్హులందరికీ పింఛన్లు అందిస్తోందని ఎమ్మెల్యే వై వెంకట్రామిరెడ్డి అన్నారు. శనివారం ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో ఎంపీపీ భోగాతి మురళీమోహన్‌రెడ్డి అధ్యక్షతన కొత్తగా మంజూరైన 302 మందికి పింఛన్ సొమ్ము అందించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ చంద్రబాబు పాలనలో 33 లక్షల మందికి పింఛన్లు ఇవ్వగా, ప్రస్తుతం సీఎం వైఎస్ జగన్ హయాంలో 65 లక్షల మందికి పింఛన్లు అందిస్తున్నామన్నారు. నెలకు దాదాపు రూ.1700 కోట్లపైగా సొమ్ము పింఛన్లకు వెచ్చిస్తున్నామన్నారు. జగనన్న పాలనలో అన్ని వర్గాల ప్రజలు సంక్షేమ పథకాలతో లబ్ధి పొందుతున్నారన్నారు. గడప వద్దకే సంక్షేమపథకాలతోపాటు ప్రభుత్వ సేవలు అందుతున్నాయన్నారు. ఏ ఒక్క మేలు చేయని, అబద్ధాల కోరు బాబు, అండ్‌కో ఇదేం ఖర్మ? పేరుతో నిర్వహిస్తున్న కార్యక్రమాన్ని చూసి ప్రజలు నవ్వు కుంటున్నారన్నారు. పబ్లిసిటీ మోజులో ఎంతోమంది అమాయకుల ప్రాణాలు బలిగొన్న బాబు తీరును ప్రజలు అసహ్యించుకుంటున్నారన్నారు. మేనిఫెస్టోలోని 98 శాతం హామీలను నెరవేర్చిన ఘనత జగనన్నకే దక్కిందన్నారు. ఈసందర్భంగా బీసీ కాలనీలో తాగునీటి సమస్య పరిష్కరించాలని స్థానికులు ఎమ్మెల్యేను కోరారు. కాలనీలో తాగునీటి సమస్య పరిష్కరించాలని ఎమ్మెల్యే ఎంపీడీఓ ప్రభాకర్‌నాయక్‌కు సూచించారు. మండల ఇన్‌చార్జ్ జానకిరామిరెడ్డి, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ కే నారాయణరెడ్డి, గుత్తి మార్కెట్‌యార్డు మాజీ చైర్మన్ పెమ్మక చెన్నకేశవరెడ్డి, ఎంపీపీ భోగతి మురళీమోహన్‌రెడ్డి, వైస్ ఎంపీపీలు కాయల మహేష్, నక్కా సౌభాగ్య, రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శి ఎల్ మధుసూధన్‌రెడ్డి, బీసీ సెల్ పట్టణ కన్వీనర్ చీమల నగేష్, మైనార్టీ నాయకులు సీ అబ్దుల్ రజాక్, కే మహబూబ్‌బాషా, అబు సాలేహా, ఆసిఫ్, సర్పంచులు మూలి నాగేశ్వర్‌రెడ్డి, నారాయణస్వామి, పెమ్మక చంద్రశేఖర్‌రెడ్డి, చుక్కలూరు రామకృష్ణారెడ్డి, రామచంద్రారెడ్డి, నెల్లి హనుమంతరెడ్డి, హరినాథ్‌రెడ్డి, నాగభూషణం ఉన్నారు.

రైతన్నల శ్రేయస్సే ధ్యేయంగా జగనన్న పాలన



సంక్షేమ లబ్ధిని వివరిస్తున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి

పెద్దపప్పూరు: రైతన్నల శ్రేయస్సే ధ్యేయంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగిస్తున్నారని తాడిపత్రి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి అన్నారు. శనివారం ధర్మాపురంలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే ఇంటింటికీ తిరిగి సంక్షేమ పథకాలు సకాలం అందుతున్నాయా లేదా అన్న విషయంపై ప్రజలను అడిగి తెలుసుకున్నారు. జగనన్న పాలనలో వర్షాలు సకాలంలో కురిశాయిని, చాగల్లు, ముచ్చుకోట, పెండేకల్లు రిజర్వాయర్లలో నీరు పుష్కలంగా ఉండటంతో ఎండిన బోర్లలో సైతం నీరు వస్తోందని రైతన్నలు సంతోషం వ్యక్తం చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ చంద్రబాబు పాలనంటే ముందుగా రైతులందరికీ కరువు గుర్తుకు వచ్చేదన్నారు. వర్షాలు కురవక తాగు, సాగునీటి కష్టాలతో ప్రజలు, రైతులు తీవ్ర ఇబ్బందులు పడేవారన్నారు. కొత్తబోర్లు వేయించడానికి బంగారాన్ని తాకట్టుపెట్టాల్సిన దుస్థితి ఉండేదన్నారు. జగనన్న ముఖ్యమంత్రి అయిన తర్వాత పుష్కలంగా వర్షాలు కురుస్తుండటంతో డ్యాంలు, బావులు నీటితో కళకళలాడుతున్నాయన్నారు. దీంతో రైతులకు ఎరువులు, విత్తనాలను ఆర్బీకేల్లోనే అందిస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఉపాధి హామీ పథకం రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు వేమనాథరెడ్డి, ఎంపీపీ రామూర్తి రెడ్డి, వైస్ ఎంపీపీ రామిరెడ్డి, కోఆప్షన్ సభ్యుడు హాజీవలి, సర్పంచు రమేష్‌నాయుడు, వైఎస్సార్‌సీపీ జిల్లా పార్లమెంటు జనరల్ సెక్రటరీ రవిప్రసాద్ రెడ్డి, ఎంపీటీసీ జూటూరు అనీల్ కుమార్ రెడ్డి, సీనియర్ నాయకులు ముచ్చుకోట అమర్‌నాథరెడ్డి, చిక్కేపల్లి శ్రీనివాసరెడ్డి, స్థానిక నాయకులు రమణ, దబ్బర శ్రీనివాసులు, ఎంపీటీసీలు, సర్పంచులు పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

తాడిపత్రి టౌన్ : స్థానిక భగత్‌సింగ్ నగర్‌లోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో శనివారం దూదేకుల సేవా సంఘం నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు నబీరసూల్, కార్యదర్శి డీకే హుస్సేన్ పీరా, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా ముగ్గుల పోటీలు



ముగ్గు వేస్తున్న వైస్ చైర్‌పర్సన్ నైరుతీరెడ్డి, పరిశీలిస్తున్న చైర్‌పర్సన్ భవాని

గుంతకల్లుటౌన్: జగనన్న సంక్రాంతి సంబరాల్లో భాగంగా మున్సిపల్ కౌన్సిల్ వారి సహకారంతో మెప్మా ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ముత్యాల ముగ్గుల పోటీలు ఉత్సాహంగా సాగాయి. శనివారం పట్టణంలోని 7,11,18,25,33,5 వార్డుల్లో ముగ్గుల పోటీలు నిర్వహించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ ఎన్.భవాని, వైస్ చైర్‌పర్సన్ నైరుతీరెడ్డి ముగ్గులను పరిశీలించారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు మాచర్ల సుజాతమ్మ, విద్యారాణి, నీలావతి, లింగన్న, భాస్కర్, కోఆప్షన్ సభ్యుడు ఫ్లయింగ్‌మాబు, మెప్మా టీపీఆర్ఓ మోహన్, సీఎంఎం భవానీ, సీఓలు మధు, రామాంజినేయులు, మనోప్రియ, సుశీల, అంజనా, వనజాక్షి, ఆర్‌పీలు తదితరులు పాల్గొన్నారు.

గుంతకల్లు: స్థానిక శ్రీ శంకర నంద డిగ్రీ కళాశాలలో శనివారం ముందస్తు సంక్రాంతి సంబరాలు ఉత్సాహంగా జరిగాయి. విద్యార్థులు సంప్రదాయ దుస్తులతో సందడి చేశారు. విద్యార్థినులు రంగవల్లెలు వేసి అందులో గొబ్బెమ్మలను ఏర్పాటు చేసి వాటి చుట్టు తిరుగుతూ పాటలు పాడారు. కళాశాల కరస్పాండెంట్ కేసీ హరి, ప్రభుత్వ కళాశాల రిటైర్డు ప్రిన్సిపాల్ శ్రీనివాసులు, ప్రిన్సిపాల్ గోపాల్ భోగిమంటను వెలిగించారు. అధ్యాపకులు డాక్టర్ వరప్రసాద్, డాక్టర్ సభాషిణి, ఎన్ఎస్ఎస్ విభాగం ప్రోగ్రామ్ ఆఫీసర్ బీ.కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి వైజ్ఞానిక పోటీలకు ఎంపిక

శింగనమల: ఇన్‌స్పైర్-మనక్ వైజ్ఞానిక రాష్ట్ర స్థాయి పోటీలకు ఈస్ట్ నరసాపురంలో ఎంజేపీ పాఠశాల విద్యార్థి యశస్విని, వెస్ట్ నరసాపురం జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు వరికూటి నిఖిల్, వరికూటి రుషేశ్వర్, ఎం.భవ్యశ్రీ ఎంపికయ్యారు. విద్యార్థులను ప్రధానోపాధ్యాయులు సంగీతకుమారి, హనుమన్న, ఉపాధ్యాయులు అభినందించారు. బుక్కరాయసముద్రం జెడ్పీ హైస్కూల్ విద్యార్థి కుమార్, గార్లదిన్నె మండలం బీ.కృష్ణాపురం జెడ్పీ హైస్కూల్ విద్యార్థులు ఎం.అంజుమ్, రాగేరేఖ, ఏపీ రెసిడెన్షియల్ స్కూల్ విద్యార్థి రోహన్ రజాక్, పుట్లూరు జెడ్పీ హైస్కూల్, యల్లనూరు ఆదర్శ పాఠశాల విద్యార్థులు వి పి.భౌతమి జీ.అలేఖ్య, జెడ్పీ హైస్కూల్ విద్యార్థిని జే.భాయేషాలు ఎంపికయ్యారు. వారిని ఉపాధ్యాయులు అభినందించారు.

బ్యాంకు సేవలపై అవగాహన



మాట్లాడుతున్న నాబార్డ్ డీడీఎం అనూరాధ

బుక్కరాయసముద్రం: జిల్లా జైలులో ఉన్న ఖైదీలకు శనివారం నాబార్డ్ ఆధ్వర్యంలో బ్యాంకింగ్ సేవలపై అవగాహన సదస్సు నిర్వహించారు. నాబార్డ్ డీడీఎం అనూరాధ మాట్లాడుతూ ఖైదీలు బ్యాంక్ సేవలపై అవగాహన పెంచుకోవాలన్నారు. నాబార్డ్ ఆధ్వర్యంలో వివిధ రంగాల్లో శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా జైలు సూపరింటెండెంట్ రెహమాన్, ఏడీసీసీ బ్యాంకు జనరల్ మేనేజర్ సురేఖ రాణి, జైలు సిబ్బంది, ఎన్జీఓ సంస్థల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

వైద్య శిబిరం

గుంతకల్లు రూరల్: జి.కొట్టాల ప్రాథమిక పాఠశాలలో శనివారం ఇన్నర్‌వీల్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా చిన్న పిల్లల వైద్య నిపుణుడు డాక్టర్ పవన్ కుమార్, సిబ్బంది పాఠశాలలో చదువుతున్న దాదాపు 200 మంది విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి వారికి అవసరమైన మందులను అందజేశారు. కార్యక్రమంలో ఇన్నర్‌వీల్ క్లబ్ ప్రెసిడెంట్ త్రిశాల బన్సాలీ, సభ్యులు పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల అందజేత



చెక్కు అందిస్తున్న కేతిరెడ్డి హర్షవర్ధన్‌రెడ్డి

తాడిపత్రి టౌన్ : స్థానిక సంజీవనగర్, సుంకులమ్మపాలెంకు చెందిన పలువురు బాధితులకు శనివారం ప్రభుత్వం మంజూరు చేసిన రూ 2.3 లక్షల విలువ చేసే సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎమ్మెల్యే తనయుడు కేతిరెడ్డి హర్షవర్ధన్‌రెడ్డి పంపిణీ చేశారు. వివిధ రోగాల బారిన పడి శస్త్ర చికిత్స చేయించుకున్న అర్హులైన పేదవారికి ప్రభుత్వం ఆర్థిక సాయం మంజూరు చేసినట్లు ఆయన తెలిపారు. ఈసందర్భంగా బాధితులు సీఎం వైఎస్ జగన్, ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం హర్షవర్ధన్‌రెడ్డి అనారోగ్యంతో బాధపడుతున్న సుంకులమ్మపాలెం వాసి తిరుపతయ్య ఇంటికి వెళ్లి పరామర్శించారు. తిరుపతయ్య ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.

వేరుశనగలో యాజమాన్య పద్ధతులు పాటించండి



సలకంచెరువు వద్ద వేరుశనగ పంటను పరిశీలిస్తున్న ఏఓ చిన్నమ్మ

శింగనమల: రబీ సీజన్‌లో సాగు చేసిన వేరుశనగ పంటకు యాజమాన్య పద్ధతులు పాటిస్తే అధిక దిగుబడి సాధించవచ్చని ఏఓ చిన్నమ్మ తెలిపారు. శనివారం సలకంచెరువు, రాచేపల్లి గ్రామాల్లో వేరుశనగ పంటను పరిశీలించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎకరాకు 4-5 టన్నుల సేంద్రీయ ఎరువు వేయాలన్నారు. భాస్వరం, పొటాష్ ఎరువులను విత్తే సమయంలోనే వేయాలన్నారు. వర్షాధార పంటకు ఎకరానికి 100 కిలోల సూపర్ ఫాస్ఫేట్, 33 కిలోల మ్యూరేట్ ఆఫ్ పొటాష్ ఆఖరి దుక్కిలో వేయాలన్నారు. నీటిపారుదల కింద ఎకరానికి 100 కిలోల సూపర్ ఫాస్ఫేట్, 33 కిలోల మ్యూరేట్ ఆఫ్ పొటాష్ , 18 కిలోల యూరియాను విత్తే సమయంలో, 9 కిలోలు 30 రోజుల తర్వాత తొలి పూత దశలో వేయాలని సూచించారు. దీనితో పాటు ఎకరానికి 200 కిలోల జిప్సంను తొలిపూత సమయంలో వేయాలన్నారు. వర్షాధార సమయంలో జిప్సంను 45 రోజుల తర్వాత కలుపు తీసే సమయంలో వేసుకోవాలని సూచించారు. పొగాకు లద్దె పురుగు రాకుండా ఎన్‌పీవీ ద్రావణాన్ని తయారు చేసుకొని సాయంకాలం పూట పిచికారీ చేయాలన్నారు. పురుగులు చిన్నవిగా ఉన్నప్పుడు 5 శాతం వేప గింజల కషాయం పిచికారీ చేయాలని సూచించారు. ఎదిగిన లార్వాలకు థయోడికార్బ్ 200 గ్రాములు, లేదా నొవల్యూరాన్ 200 మి.లీ లేదా క్లోరోఫెనాపైర్ 400 మి.లీ 200 లీటర్ల నీటికి కలిపి ఎకరానికి పిచికారీ చేయాలన్నారు. లేకుంటే విషపు ఎర ఉండలను చిన్నవిగా తయారు చేసి చల్లాలన్నారు. వీటికి వరి తవుడు 5 కిలోలు, అర కిలో బెల్లం, 500 మి.లీ మోనోక్రోటోఫాస్ లేదా క్లోర్‌పైరిఫాస్ ఎకరానికీ చొప్పున కలిపి సాయంత్రం సమయంలో చల్లాలన్నారు. వ్యవసాయ సిబ్బంది రాజేశ్వరి, జయలక్ష్మి , రైతులు అనంతరం ఆర్బీకేల్లో రికార్డులను పరిశీలించారు.

ఎస్సీ, ఎస్టీలకు ప్రభుత్వం అండ

• ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి



కమ్యూనిటీ హాల్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి

యాడికి: వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీలకు అన్ని విధాలుగా అండగా ఉంటుందని ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలో బుగ్గ రోడ్డులో దాదాపు రూ.2 లక్షల ఎమ్మెల్యే నిధులతో నిర్మించిన ఎస్టీ కమ్యూనిటీ హాలును ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఎన్నికల్లో ఎస్టీలు వైఎస్సార్‌సీపీని ఆదరించారని, వారి ఉన్నతికి తాను ఎల్లప్పుడు అండగా ఉంటానని ఎరుకల సంఘం నాయకులకు హామీ ఇచ్చారు. 30 ఏళ్లుగా కమ్యూనిటీ హాలు లేక ఇబ్బందులు పడే వారమని, నేడు ఎమ్మెల్యే సహాయ సహకారంతో కమ్యూనిటీ హాలు పూర్తయిందని ఎరుకల సంఘం నాయకులు హర్షం వ్యక్తం చేశారు. అనంతరం ఏకలవ్య ఎరుకల సంఘం ఆధ్వర్యంలో ఎమ్మెల్యేను శాలువాలు, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. అంతకుముందు ఎమ్మెల్యే కాలనీలో ఉన్న ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు బాలా రమేష్‌బాబు, భోగాతి బ్రహ్మానందరెడ్డి, కోనా జగదీశ్వరరెడ్డి, మల్లికార్జున, మోహన్‌రెడ్డి, సులేమాన్, శివశంకర్, ఏకలవ్య సంఘం నాయకులు నారాయణ, లక్ష్మయ్య, వెంకటేస్, నాగరాజు, రవి, సుంకన్న, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

ఇళ్ల నిర్మాణాలు త్వరగా పూర్తి చేసుకోండి



లబ్ధిదారులతో మాట్లాడుతున్న కమిషనర్ జబ్బార్‌మియా, హౌసింగ్ డీఈ సుబ్బరాయుడు

తాడిపత్రి టౌన్: హౌసింగ్ డే కార్యక్రమంలో భాగంగా శనివారం రూరల్ పరిధిలోని సజ్జలదిన్నె లేఅవుట్ 1, 2లో ఇళ్ల నిర్మాణాలను ఇన్‌చార్జ్ కమిషనర్ జబ్బార్‌మియా, హౌసింగ్ డీఈ సుబ్బరాయుడు, ఏఈ సంధ్య పరిశీలించారు. ఇళ్ల నిర్మాణాలు త్వరితగతిన పూర్తి చేసుకోవాలని లబ్ధిదారులకు సూచించారు. వార్డు సచివాలయ కార్యదర్శులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

ఆధార్ నమోదు పరిశీలన

పాత మున్సిపల్ కార్యాలయం, కాల్వగడ్డ వార్డు సచివాలయాలను మున్సిపల్ ఇన్‌చార్జ్ కమిషనర్ జబ్బార్‌మియా తనిఖీ చేశారు. ఆయా వార్డు ప్రజలందరికీ ఆధార్ నమోదు చేయాలని వార్డు సచివాలయ కార్యదర్శులను కమిషనర్ ఆదేశించారు. ఆలాగే పట్టణంలోని పాత మున్సిపల్ కార్యాలయంలోని 30వ వార్డు సచివాలయంలో సదరం స్లాట్ బుకింగ్‌ను ప్రభుత్వం ప్రారంభించిందని, దివ్యాంగులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

గార్లదిన్నె: యర్రగుంట్లలో హౌసింగ్ అధికారులు శనివారం హౌసింగ్ డే కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఎంపీడీఓ విజయభాస్కర్ మాట్లాడుతూ ప్రభుత్వం ఇళ్లు నిర్మించుకుంటున్న లబ్ధి దారులకు సకాలంలో బిల్లులు మంజూరు చేస్తుందన్నారు. సంక్రాంతి పండుగ లోపు ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయాలన్నారు. అనంతరం గ్రామ సచివాలయాన్ని తనిఖీ చేశారు. హౌసింగ్ ఏఈ విజయ భాస్కర్ రావు, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

గడ్డివాముల దగ్ధం

గుంతకల్లు రూరల్: దంచర్లలో శనివారం నిప్పంటుకుని గడ్డివాములు దగ్ధమయ్యాయి. వివరాలు..రైతు రామాంజనేయులు అతడి సోదరుడు రవీంద్ర పశువుల కోసం వేరుశనగ పొట్టు కొనుగోలు చేసి దొడ్డిలో రెండు వాములు ఏర్పాటు చేశారు. ఉన్నట్టుండి వాముల నుంచి మంటలు చెలరేగాయి. గ్రామస్తులు ఫైర్ సిబ్బందికి సమాచారం అందించి మంటలను ఆర్పే ప్రయత్నం చేశారు. అప్పటికే వాములు కాలిబూడిదయ్యాయి. రూ.1.5 లక్షలు నష్టం వాటిల్లినట్లు బాధితులు వాపోయారు.

సంక్షిప్త సమాచారం

ఉచిత శిక్షణకు దరఖాస్తు చేసుకోండి

గుంతకల్లుటౌన్: నేషనల్ అకాడమీ ఆఫ్ కన్‌స్ట్రక్షన్స్(నాక్) ఆధ్వర్యంలో అసిస్టెంట్ సర్వేయర్, అసిస్టెంట్ ఎలక్ట్రీషియన్ కోర్సుల్లో చేరిన నిరుద్యోగులకు మూడు నెలల పాటు ఉచితంగా శిక్షణ ఇవ్వనున్నట్లు మున్సిపల్ కమిషనర్ బండి శేషన్న శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. పీడబ్ల్యూడీ కార్యాలయం వద్దనున్న నాక్ కేంద్రంలో ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. ఆసక్తి కలిగిన నిరుద్యోగ యువత 7013858450,7013425587 నంబర్లలో సంప్రదించాలని సూచించారు.

యువత క్రీడల్లో రాణించాలి

పెద్దవడుగూరు: స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో శనివారం టెన్నిస్ బాల్ క్రికెట్ టోర్నీని ఎస్ఐ రాజశేఖరరెడ్డి ప్రారంభించారు. టోర్నీలో మొత్తం 42 జట్లు పాల్గొంటున్నట్లు నిర్వాహకులు ఉమర్ ముక్తార్, డి నజీర్‌బాషా, కుళ్ళాయిబాబు తెలిపారు. మొదటి బహుమతి రూ.లక్ష రూపాయలు, ద్వితీయ బహుమతి రూ.40 వేలు ప్రదానం చేస్తామన్నారు.

పౌష్టికాహారంతోనే రక్తహీనత దూరం

యల్లనూరు: మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నారులు, బాలికలకు పోషకాహారాన్ని వండి పెట్టాలని మండల వైద్యాధికారి లోకేష్ కుమార్ పేర్కొన్నారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గర్భిణులు, బాలింతలు, బాలికలకు తగిన మోతాదులో పౌష్టికాహారం తీసుకోవడంతో రక్తహీనత సమస్య దూరమవుతుందన్నారు. ఆకుకూరలు, కోడిగుడ్లు, మాంసంకృతులు, పండ్లు వంటివి రోజు క్రమం తప్పకుండా తినాలన్నారు. ఇటీవల ప్రభుత్వ పాఠశాలల్లో వైద్య సేవలు చేసినప్పుడు చాలా మంది విద్యార్థినీలకు రక్తహీనత సమస్య ఉన్నట్లు పరీక్షల్లో వెల్లడైందన్నారు.విద్యార్థులకు పరీక్షల అనంతరం అవసరమైన సలహాలు, సూచనలు అందజేశామని ఆయన తెలియజేశారు.

శభాష్ వలంటీర్



పింఛన్ అందిస్తున్న దృశ్యం

పామిడి: అనుంపల్లి వలంటీర్లు కర్నూలులో పింఛన్ అందజేసి ప్రజల చేత శభాష్ అనిపించుకున్నాడు. వివరాలు.. గ్రామానికి చెందిన వితంతువు భూలక్ష్మి అనారోగ్యంతో కర్నూలు ఆస్పత్రిలో చికిత్స పొందుతోంది. విషయం తెలుసుకున్న వలంటీర్లు కాయల అజయ్‌కుమార్, రవికుమార్ అక్కడికెళ్లి పింఛన్ సొమ్ము అందజేశారు.

ఈ కేవైసీ గడువు పొడిగింపు

గార్లదిన్నె: కేంద్ర ప్రభుత్వం పీఎం కిసాన్ ఈకేవైసీ చేయించుకోవడాని ఈనెల 15 వరకు గడువు పొడిగించినట్లు ఏఓ సోమశేఖర్ పేర్కొన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ మండల వ్యాప్తంగా 9,962 మంది రైతులు ఉండగా వారిలో 8,226 మంది రైతులు ఈకేవైసీ పూర్తి చేసుకున్నారన్నారు. మిగిలిన 1,736 మంది ఈనెల 15 లోపు ఈకేవైసీ చేయించుకోవాలని సూచించారు.

మహిళకు తీవ్ర గాయాలు

గుత్తి: పట్టణంలో ఓ మహిళ బాత్ రూమ్‌లో కాలు జారిపడటంతో తీవ్రంగా గాయపడింది. వివరాలు.. గుత్తి ఆర్ఎస్‌లోని పత్తికొండ రోడ్డులో నివాసముండే రాజేశ్వరి శనివారం బాత్ రూంలో స్నానం చేయడానికి వెళ్లింది. అయితే ప్రమాదవశాత్తు కాలుజారి పటడంతో తల బాత్‌రూమ్ గోడకు బలంగా కొట్టుకుని రక్తస్రావం జరిగింది. కుటుంబ సభ్యులు ఆమెను హుటాహుటిన గుత్తి ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఘటనపై పోలీసులు కేసు దర్యాప్తు చేపట్టారు.

కర్ణాటక మద్యం స్వాధీనం

గుంతకల్లు: కర్ణాటక మద్యం తరలిస్తున్న ఇమాం అనే వ్యక్తిని అరెస్టు చేసి 192 టెట్రా ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్నట్లు సెబ్ సీఐ మహేష్‌కుమార్ తెలిపారు. నిందితుడి బైక్ సీజ్ చేసినట్లు పేర్కొన్నారు.

రాగి తీగల అపహరణ

గార్లదిన్నె: తిమ్మంపేటలో విద్యుత్‌ట్రాన్స్‌ఫార్మర్ పగలగొట్టి రాగి తీగలు ఎత్తుకెళ్లారు. ఎస్ఐ సాగర్ తెలిపిన వివరాలు మేరకు.. శుక్రవారం తిమ్మంపేటలో పంచాయతీ పరిధిలో ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను గుర్తుతెలియని వ్యక్తులు పగలగొట్టి అందులో రూ.30 వేలు విలువ చేసే రాగి తీగలు ఎత్తుకెళ్లారు. శనివారం ఉదయం గుర్తించిన విద్యుత్ అధికారులు స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

గుండె వైద్య శిబిరం

తాడిపత్రి టౌన్: స్థానిక రోటరీ క్లబ్ కార్యాలయంలో శనివారం రోటరీక్లబ్, అనంతపురం సవీరా ఆస్పత్రి ఆధ్వర్యంలో ఉచిత గుండె వైద్య శిబిరం జరిగింది. వైద్యులు 80 మందికి గుండె పరీక్షలు నిర్వహించి 15 మందిని శస్త్ర చికిత్సకు ఎంపిక చేసినట్లు రోటరీక్లబ్ అధ్యక్షుడు షాకీర్ తెలిపారు. క్లబ్ కార్యదర్శి కిశోర్, సభ్యులు బాలు, అనిల్, ఇస్మాయిల్, రమేష్, సురేష్, రంగనాయకులు, మహబూబ్‌బాషా తదితరులు పాల్గొన్నారు.

బోరు తవ్వకం అడ్డగింతపై ఆందోళన

నార్పల: బి. పప్పూరు బాలయోగి గురుకుల పాఠశాలలో బోరు తవ్వకాన్ని ఓ రైతు అడ్డుకోవడంతో విద్యార్థులు ఆందోళనకు దిగారు. వివరాలు.. పాఠశాలలో నీటి కొరత ఏర్పడటంతో అధికారులు శనివారం బోరు వేయించేందుకు సిద్ధమయ్యారు. అయితే పాఠశాల పక్కనున్న రైతు అంజనామూర్తి బోరు తవ్వకుండా అడ్డుకున్నారు. దీంతోవిద్యార్థులు రోడ్డుపై బైఠాయించి ఆందోళనకు దిగారు.వారికి విద్యార్థి సంఘాలు, ఎంఆర్‌పీఎస్ నాయకులు తోడవడంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. విషయం తెలుసుకున్న సీఐ అస్రార్ బాషా, ఎస్ఐ రాఘవరెడ్డి అక్కడికి చేరుకున్నారు. పోలీసులు, తహసీల్దార్ నారాయణ స్వామి రైతుతో మాట్లాడి పాఠశాలలో బోరు వేయించడంతో విద్యార్థులు శాంతించారు.

చిన్నారిపై వీధి కుక్క దాడి

గుత్తి: పాఠశాలకు వెళుతున్న ఓ చిన్నారిపై వీధి కుక్క దాడి చేసి, గాయపరిచింది. వివరాలు.. గుత్తి ఆర్ఎస్‌లోని సెయింట్ మేరీస్ పాఠశాలలో నాల్గో తరగతి చదువుతున్న హవీలా... శనివారం ఉదయం పాఠశాలకు నడుచుకుంటూ వెళుతుండగా ఓ వీధి కుక్క దాడి చేసి, గాయపరిచింది. స్థానికులు వెంటనే కుక్క బారి నుంచి చిన్నారిని కాపాడారు. విషయం తెలుసుకున్న తల్లిదండ్రులు ఆస్పత్రికి తీసుకెళ్లి చికిత్స చేయించారు.

జాతీయ స్థాయి పోటీల్లో బధిర విద్యార్థి ప్రతిభ

బుక్కరాయసముద్రం: మండల కేంద్రంలోని ఆర్డీటీ బధిరుల పాఠశాల విద్యార్థి జాతీయ స్థాయి పోటీల్లో ప్రతిభ కనబరిచినట్లు హెచ్‌ఎం ఎర్రిస్వామి తెలిపారు. ఒడిషాలోని భువనేశ్వర్‌లో ఈ నెల 3 నుంచి 7వ తేదీ వరకు జాతీయ స్థాయి కళా ఉత్సవ్ నిర్వహించారు. ఇందులో బీకేఎస్ బధిరుల పాఠశాల విద్యార్థి బాలాజీ నాయక్ (మూగ)-9వ తరగతి రాష్ట్రం తరపున సకలాంగులతో సమానంగా ఫోక్ డ్యాన్స్‌లో ప్రతిభ కనబరిచి తృతీయ బహుమతి సాధించాడు.

స్థల పరిశీలన

తాడిపత్రి టౌన్ : చిన్నపొలమడ పంచాయతీలో ఎంఐజీ కాలనీకి సేకరించిన స్థలాన్ని శనివారం అహుడా వైస్ చైర్మన్ మురళీకృష్ణగౌడ్ పరిశీలించారు. రెవెన్యూ అధికారులు, రైతులతో ఆయన చర్చించారు. ఆయన వెంట రెవెన్యూ సర్వేయర్ రామ్మోహన్, అహుడా సర్వేయర్ శరత్, రైతులు పాల్గొన్నారు.